

చింతపల్లిలో ఏర్పాటు చేసిన మహిళ పోలింగ్ స్టేషన్

## మహిళలకు ప్రత్యేక పోలింగ్ కేంద్రం

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని చింతపల్లి గ్రామంలో మహిళా ఓటర్లకు ప్రత్యేక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తాసీల్దార్ హరిబాబు తెలిపారు. మండలంలో మొత్తం 64 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, అన్ని కేంద్రాల్లో సిబ్బంది, సామగ్రిని అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## వర్షిత ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స



వివరాలు వెల్లడిస్తున్న ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ రాంబాబు

మిర్యాలగూడ టౌన్, నవంబర్ 29 : అరుదైన శస్త్ర చికిత్సలను సైతం అతి తక్కువ ధరలకే నిర్వహిస్తూ రోగులను ప్రాణాపాయ స్థితినుంచి కాపాడుతున్నామని పట్టణానికి చెందిన వర్షిత ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ కూటాల రాంబాబు అన్నారు. బుధవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దవూర మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన ఈదయ్య ఈ నెల 11న తన ఇంటివద్ద కండ్లుతిరిగి పడిపోగా కుంటుంబసభ్యులు వర్షిత ఆస్పత్రికి తీసుకొచ్చారని తెలిపారు. సిటీ స్కాన్ అనంతరం మెదడులో రక్తం గడ్డకట్టినట్లు గుర్తించి క్రినియాటమీ సర్జరీ చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. డాక్టర్ శశాంక్, డాక్టర్ సుగంధిని, డాక్టర్ మణిరత్నం ఆధ్వర్యంలో ఆపరేషన్ నిర్వహించి రోగిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడినట్లు పేర్కొన్నారు. కార్పోరేట్ ఆస్పత్రుల్లో జరిగే ఇలాంటి అరుదైన శస్త్రచికిత్సలు సైతం తమ దవాఖానలో అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శస్త్రచికిత్స చేసిన వైద్యులను ఆయన అభినందించారు.

# ఓటింగ్‌కు సర్వం సిద్ధం

- మిర్యాలగూడ నియోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాలు
- ఓటుహక్కు వినియోగించుకోనున్న 2.31లక్షల మంది ఓటర్లు
- సర్వం సిద్ధం చేసిన అధికారులు




డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల విధుల్లో రిటర్నింగ్ అధికారి చెన్నయ్య

మిర్యాలగూడ, నవంబర్ 29: మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గానికి గురువారం జరుగనున్న పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికల నిర్వహణకు 264 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా వాటికి మిర్యాలగూడ పట్టనంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సామగ్రి, సిబ్బందిని తరలించారు. సామగ్రి పంపిణీని రిటర్నింగ్ అధికారి చెన్నయ్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో 2,31,391 మంది ఓటర్లు ఉండగా వీరిలో మహిళలు 1,17,455, పురుషులు 1,13,911 మంది, ట్రాన్స్‌జెండర్లు 25 మంది ఉన్నారు. 111 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో 23 మంది వివిధ రాజకీయ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నారన్నారు. నియోజకవర్గంలోని 178 బూత్‌లలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ ఉంటుందని, 42 పోలిగ్ బూత్‌లలో మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు తెలిపారు. 30 రూట్లలో 56 బస్సుల ద్వారా పోలింగ్ సామగ్రి, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు పేర్కొన్నారు. ఉదయం 5.30 గంటలకు పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ ఉంటుందని, ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఏజెంట్లు ఉదయం 5 గంటల వరకే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల వారు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా డబ్బు, మద్యం, ఇతర బహుమతుల పంపిణీ చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

### ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ కర్ణన్

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 576 సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, వీటి వద్ద పటిష్టమైన సాయుధ బలగాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఆయాఆ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 14వేల సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఆయన వెంట మిర్యాలగూడ రిటర్నింగ్ ఆఫీసర్ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి ఉన్నారు.



డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సామగ్రి సరిచూసుకుంటున్న సిబ్బంది



సామగ్రితో కేంద్రానికి వెళ్తున్న సిబ్బంది




పోలింగ్ కేంద్రాలకు సామగ్రి, సిబ్బందిని బస్సుల్లో తరలిస్తున్న అధికారులు

## రామనర్సింహారెడ్డికి మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి

నేరేడుచర్ల, నవంబర్ 29 : నేరేడుచర్ల మండల తొలి ఎంపీపీ తాటికొండ రామనర్సింహారెడ్డి(99) మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. రామనర్సింహారెడ్డి భౌతికకాయాన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు బుధవారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ నేరేడుచర్ల ప్రజలకు రాజకీయ ఓనమాలు దిద్దించిన ఘనత రామనర్సింహా రెడ్డికే దక్కుతుందన్నారు. నేరేడుచర్ల తొలి ఎంపీపీగా పనిచేయడంతో పాటు, వివిధ పార్టీల్లో వివిధ హోదాల్లో ఆ పార్టీల అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదన్నారు. చివరి దశలో సైతం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి సమర్థవంతమైన సేవలు అందించారని కొనియాడారు. అంతిమ యాత్రలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు. అంతకుముందు రెండు రోజుల క్రితం మిర్యాలగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలోమృతి చెందిన నేరేడుచర్ల పట్టణానికి చెందిన బొడ్ల కృష్ణ, మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన మేడిపల్లి కృష్ణయ్య చిత్రపటాలకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



రామనర్సింహారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**
I METTU SATHISH KUMAR S/o. RAMAIAH (OLD NAME) R/o. H.No.8-1-357, Kranthi Nagar Colony, Nalgonda Town and District. vide affidavit dated 23/11/2023 sworn before notary/ advocate BACHU VENKATARAMANA Changed my name METTU SATEESH KUMAR, S/o. Ramaiah (NEW NAME

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |